Government of Tamilnadu

3వ తరగతి

STANDARD THREE - TELUGU

ప్రథమాంతరము

TERM I

భాగము 2 Volume 2

గణితము
MATHEMATICS

విజ్ఞాన శాస్త్రం
SCIENCE

సాంఘిక శాస్త్రము
SOCIAL SCIENCE

Untouchability is Inhuman and a Crime

Department of School Education

© Government of Tamilnadu
First Edition - 2012
Revised Edition - 2013
(This book is published under Uniform System of School Education Scheme in Trimester Pattern)

Textbook Prepared and Compiled By

State Council of Educational Research and Training

College Road, Chennai - 600 006.

Textbook Printing

Tamilnadu Textbook Corporation

College Road, Chennai - 600 006.

This book has been printed on 80 G.S.M. Maplitho Paper

Price : Rs.

Printed by Offset at :

Textbook available at

www.textbooksonline.tn.nic.in

గణితము (MATHEMATICS) (1-78)

అధ్యాయము	పాఠ్యాంశము	పేజి సంఖ్య
1.	ఆకారాలు మరియు రూపాలు – I	1
2.	ఆకారాలు మరియు రూపాలు – II	13
3.	సంఖ్యలు	17
4.	కూడిక	43
5.	తీసివేత	58

విజ్ఞాన శాస్త్రం (SICENCE) (79-133)

అధ్యాయము	పాఠ్యాంశము	పేజి సంఖ్య
1.	ర్లీషట్ఊ ర్లీషట్ఊట బ్ఆటీ	81
2.	లిఊవి బ్ట్టఖ్ర్లీలిఊఊట్లో ఎహొ షీఊలొటఊ	94
3.	శ్ట్లోహొలొలీఊఊటఊ	105
4.	లివి ృజ్కర్లీలిఊఊ	113
5.	లిఊవ్ట్లోబ్ట	124

సాంఘిక శాస్త్రము (SOCIAL SICENCE) (134-180)

అధ్యాయము	పాఠ్యాంశము	పేజి సంఖ్య
1.	నాకు ఇష్టమైన ప్రపంచం	135
2.	నా పరిసరాలు	142
3.	బడికి వెళ్లే దారిలో	148
4.	దిక్కులను తెలుసుకుందాం	159
5.	గమనిస్తూ నడవాలి	168

గణితం

MATHEMATICS (TELUGU)

3వ తరగతి

STANDARD THREE

ప్రథమాంతరము

TERM I

1 ఆకారాలు మరియు రూపాలు - I

జ్ఞప్తికి తెచ్చుకుందాం

మన చుట్టూ పలురకాల ఆకారాలు ఉన్నాయి
వాటిలో ముఖ్యమైన ఆకారాలు నాలుగు.

త్రిభుజం

చతురస్రం

దీర్ఘ చతురస్రం

వృత్తం

ముఖ్యమైన ఆకారాలు

కింది ఆకారాలను చూడండి

చతురస్రం

దీర్ఘ చతురస్రం

త్రిభుజం

వృత్తం

చతురస్రం



ఇది చతురస్రం

దీనికి 4 భుజాలు, 4 మూలలు ఉంటాయి

కృత్యం 1

కాగితాన్ని మడిచిపెట్టడం ద్వారా చతురస్రాన్ని చేయవచ్చు.



1. చిత్రంలో చూపిన విధంగా కాగితాన్ని మడవండి.
2. రంగు వేసిన భాగాన్ని కత్తిరించండి.
3. కాగితపు మడతను విప్పండి చతురస్రం లభిస్తుంది.

చతురస్రం లోని ఎదుటెదుటి మూలలను కలపడం ద్వారా రెండు కర్ణాలను పొందవచ్చును.

చతురస్రంలోని భుజాలను పోల్చడానికి చిత్రంలో చూపినట్లు కాగితాన్ని మడవండి.



కర్ణాలను దారంతో కొలవండి



కర్ణాలు సమానం

కృత్యం 2

నీ చుట్టూఉన్న వస్తువులలో చతురస్ర ఆకారాలను గుర్తించు.

చదరంగం పలక			

దీర్ఘ చతురస్రం

దీనికి 4 భుజాలు, 4 మూలలు ఉంటాయి, దీర్ఘచతురస్రపు భుజాలను కొలవడానికి దాని ఎదుటెదుటి భుజాలను కలిపే విధంగా మడవండి.



ఏమి గమనించావు ? ఎదుటెదుటి భుజాలు ఒకేలాగ ఉంటాయి.

చతురస్రంలాగా దీర్ఘ చతురస్రంలోను కర్ణాలను రూపొందించండి కర్ణాలను దారంతో కొలవండి.



కృత్యం 3 నీ చుట్టూ ఉన్న వస్తువులలో దీర్ఘచతురస్ర ఆకారాలను గుర్తించు.

దుప్పటి			

త్రిభుజం

ఇది త్రిభుజం



మనం కాగితాన్ని మడిచిపెట్టడం ద్వారా త్రిభుజాన్ని చేయవచ్చు. ఒక కాగితాన్ని తీసుకొని కర్ణాన్ని అనుసరిస్తూ కత్తిరించు. రెండు త్రిభుజాలు వస్తాయి.



త్రిభుజం మూడుభుజాలు కలిగిఉంటుంది.



త్రిభుజం మూడుమూలలు కలిగి ఉంటుంది.



కృత్యం 4 నీ చుట్టూ ఉన్న వస్తువులలో త్రిభుజాకారాలను గుర్తించు.

విక్సు బిళ్ళ			

వృత్తం



వృత్తం అనేది కలిసి ఉన్న వక్రరేఖ.
దీనికి మూలలు లేవు.

చేసి చూడండి

పెన్సిలు మరియు దారాన్ని తీసుకుని వృత్తాన్ని గీయండి. కింద చూపిన విధంగా ఒక దారం చివరను పెన్సిలుకు కట్టండి.



దారం యొక్క మరొక చివరను కాగితం పై అదిమి పెట్టుకొని పెన్సిలుతో వక్రరేఖ గీయండి. వృత్తం వస్తుంది.





కృత్యం 5

నీ చుట్టూ ఉన్న వస్తువులలో వృత్తాకారాలను గుర్తించు.

చక్రం			

సరళరేఖలు, వక్రరేఖలు







కింది వాటిని గమనించండి. చుక్కల సహాయంతో ఈ విధమైన వక్రరేఖలు, సరళరేఖలు గీయవచ్చు.



అభ్యాసం 1

మూలలను, భుజాలను లెక్కించండి.



☐ మూలలు	☐ మూలలు	☐ మూలలు	☐ మూలలు
☐ భుజాలు	☐ భుజాలు	☐ భుజాలు	☐ భుజాలు

కృత్యం 6

చతురస్రపు ఆకారం ఉన్న కాగితాన్ని చిత్రంలో చూపినట్లుగా మడవండి ఇప్పుడు మూలల్ని లెక్కించండి.



☐ మూలలు	☐ మూలలు	☐ మూలలు	☐ మూలలు
☐ భుజాలు	☐ భుజాలు	☐ భుజాలు	☐ భుజాలు

ప్రయత్నించి చూడు

☐ చతురస్రపు ఆకారం ఉన్న కాగితాన్ని నాలుగు మూలలుండే విధంగా మడవండి.

కృత్యం 7

రంగుపెన్సిళ్ళను తీసుకుని ఈ కింది చిత్రాలలోని
వక్రరేఖలకు పచ్చరంగు, సరళరేఖలకు ఎరుపురంగు గీయండి.



గణితము

ట్యాన్‌గ్రాం

ట్యాన్‌గ్రాం అనేది ప్రాచీన చైనీయుల ఒక చిక్కు పశ్న (Puzzle). చిన్న చిన్న ముక్కలతో జంతు రూపాలు మరియు ఇతర రూపాలను రూపొందించవచ్చు.

5 ట్యాన్‌గ్రాం ముక్కలు



కృత్యం 8

5 ట్యాన్‌గ్రాం ముక్కల్ని తయారు చేసుకోండి. సరైన ముక్కలతో కింది రూపాల్ని రూపొందించడానికి ప్రయత్నించండి.









చేసి చూడండి

7 ట్యాన్‌గ్రాం ముక్కలు



7 ట్యాన్‌గ్రాం ముక్కల్ని తయారుచేసి, కిందిఆకారాలను చేయండి.

(i) 5 త్రిభుజాల్ని ఉపయోగించండి.



(ii) 1,2,3, మరియు 5 ముక్కల్ని ఉపయోగించండి.



(iii) రెండు త్రిభుజాలను మాత్రం ఉపయోగించండి.



(iv) 1,2,3,4 మరియు 5 ముక్కల్ని ఉపయోగించండి.



ప్రయత్నించి చూడు



అమరిక

కింది చిత్రాలను చూడు, చర్చించు.









విడి విడి (టైల్స్)పెంకుల్ని ఖాళీలు లేకుండా తప్పిపోకుండా సమతల స్థలాన్ని పేర్చి నింపు. అది పెంకులఅమరిక (టైలింగ్) అవుతుంది.

ఉదాహరణ

కొన్ని ఉదాహరణలు :







కృత్యం 9

ఈ కింది ఆకారాలతో ఒక నిర్ణీత స్థలాన్ని నింపండి.







ఒకానొక ఆకారం మరలా మరలా వచ్చే విధంగా ఖాళీలు లేని విధంగా చదునైన స్థలాన్ని పేర్చి నింపితే దాన్ని అమరిక అంటారు.

త్రిభుజాలు, చతుర్భుజాలు, షడ్భుజాలు నిర్దిష్ట మైన బహు భుజాలుగా ఉండి చదునైన స్థలంలో అమర్చబడుతాయి.

ఇక్కడ ఉదాహరణలు కొన్ని ఇవ్వబడ్డాయి.

త్రిభుజాలతో



చతుర్భుజాలతో



షడ్భుజాలతో



పంచ భుజి
(ఐదు సమమైన భుజాలు)



సప్త భుజి
(ఏడు సమమైన భుజాలు)



పంచభుజి, సప్తభుజి నిర్దిష్ట బహుభుజాలుగా ఉండి కూడ అవి అతకవు.

చేసి చూడండి

నీ చుట్టూ అమరిఉన్న ఆకారాలను గూర్చి చర్చించండి.

2 ఆకారాలు మరియు రూపాలు - II

పటం

పటం (Map) అంటే కొన్ని కొండ గుర్తులు ఉపయోగించి స్థలాలను గుర్తించడం.

పై పటాన్ని గమనించండి, అందులోని వివిధ స్థలాల మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించండి. అనగా పైన, కింద, పక్కన, దూరం, మధ్యలో, వెనుక, ముందు, తరువాత మొదలైనవి.

అభ్యాసం 1

1. బడికి పక్కన _____ ఉన్నది. (హోటల్ / పురపాలక కార్యాలయం)
2. వైద్యశాలకు ముందు _____ ఉన్నది. (ఉద్యానవనం/పర్వతాలు)
3. తపాలాకార్యాలయానికి దూరంగా _____ ఉన్నది. (క్రీడాస్థలం/ఉద్యానవనం)

4. బడికి _____ క్రీడా స్థలం ఉన్నది (పక్కన/వెనుక)

5. తపాలా కార్యాలయానికి , బ్యాంకుకి _____ ఉద్యానవనం ఉన్నది.

(మధ్యలో/ముందు)

6. న్యాయస్థానం, వైద్యశాల ఒకదాని_____ ఒకటి ఉన్నాయి. (వెనుక/పక్కన)

7. బడికి _____ జెండా స్తంభం ఉన్నది. (వెనుక/ముందు)

8. _____ ముందు భాగంలో నది ప్రవహిస్తున్నది

(ఉద్యానవనం/క్రీడా స్థలం)

9. తపాలా కార్యాలయం చుట్టూ _____ ఉన్నవి (చెట్లు/పర్వతాలు)

10. పటంలో క్రీడా స్థలం _____ భాగంలో చూపబడినది (పై /కింద)



పైన, కింద, లోపల, బయట, మధ్యలో, దిగువ మొదలైన పదాలను ఉపయోగించి,
కింది పటంలోని వ్యక్తులు, వస్తువులు మరియు స్థల సంబంధాల్ని గూర్చి చర్చించండి.



చేసి చూడండి

మీ బడి, ఇల్లు పటాలను గీయడానికి ప్రయత్నించండి.

ఘన ఆకారాలు

వీటిని మూడు పరిమాణాలు గల వస్తువులు అంటారు

కృత్యం 1

వక్రరేఖలు, సరళరేఖలను ఉపయోగించి చుక్కలలో ఉండే ఘనాకారాలను పూర్తి చేయండి.





కృత్యం 2

అసంపూర్ణంగా ఉండే ఘనాకారాలను పూర్తి చేసి రంగులు దిద్దండి.





అభ్యాసం 2



3 సంఖ్యలు

జ్ఞప్తికి తెచ్చుకుందాం



1. చిత్రంలోని వాటిని లెక్కించి జవాబు రాయండి:

1. ఆవులు. ☐
2. పిల్లులు. ☐
3. చెట్లు. ☐
4. గుడ్లు. ☐
5. పక్షులు. ☐
6. బాతులు. ☐
7. కుక్కలు ☐
8. పువ్వులు. ☐

2. వృత్తం గీయబడిన వాటి స్థాన విలువలు గుర్తించండి :

1. 5 (4) — 4 ఒకట్లు
2. (7) 1 —
3. (6) 3 —
4. 9 (8) —

3. పూసలను లెక్కించి గళ్ళలో సంఖ్యలు రాయండి :

1.  = 24
2.  =
3.  =

4. వదలి పోయిన సంఖ్యలను రాయండి :

1. 41 ☆ ☆ ☆ ☆ 45 ☆ ☆ ☆ 49
2. 91 ⬡ ⬡ ⬡ ⬡ 96 ⬡ ⬡ ⬡ 100
3. ▲ 37 ▲
4. ◆ ◆ 80

ప్రయత్నించి చూడు

నాకు 1 కలిపితే నేను 100కి ఒకటి తక్కువ అవుతాను నేనెవరు?

వరుస సంఖ్యలు 1000 వరకు

0, 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 అనేవి అంకెలు.

10 నుండి 99 వరకు ఉండేవి రెండంకెల సంఖ్యలు.

రెండంకెల సంఖ్యలలో మిక్కిలి పెద్దది 99.



ఒకట్లు	పదులు
9	9

99 పూసలకి 1 పూసను కలిపితే 100 వస్తుంది.



9 పదులు + 1 పది = 1 వంద

పూసల చట్రంలో పూసలు వేసి 100 ను వివరిద్దామా ?



ఒకట్ల స్థానంలో ఉండే పూసలు : 0 ఒకట్లు

పదుల స్థానంలో ఉండే పూసలు : 0 పదులు

నూర్ల స్థానంలో ఉండే పూసలు : 1 నూరు(వంద)

వందలు	పదులు	ఒకట్లు
1	0	0

వందలుగా లెక్కించడం

200 – 1000 వరకు సంఖ్యలను వివరించండి

	స్థాన విలువలు			సంఖ్యల పేర్లు





వం	ప	ఒ
2	0	0

రెండు వందలు





వం	ప	ఒ
3	0	0

మూడు వందలు





వం	ప	ఒ
4	0	0

నాలుగు వందలు





వం	ప	ఒ
5	0	0

ఐదు వందలు





వం	ప	ఒ
6	0	0

ఆరు వందలు





వం	ప	ఒ
7	0	0

ఏడు వందలు





వం	ప	ఒ
8	0	0

ఎనిమిది వందలు





వం	ప	ఒ
9	0	0

తొమ్మిది వందలు





వే	వం	ప	ఒ
1	0	0	0

పది వందలు
లేదా
ఒక వెయ్యి

వందల స్థానం తరువాత
వేల స్థానం వస్తుంది



10 ఒకట్లు 1 పది



10 పదులు 1 వంద (నూరు)



10 వందలు 1 వెయ్యి

10 ఒకట్లు = 1 పది

10 పదులు = 1 వంద

10 వందలు = 1 వెయ్యి

101 – 110 సంఖ్యలను రూపొందించండి

	స్థాన విలువలు			సంఖ్యల పేర్లు
	వం	ప	ఒ	నూట ఒకటి
	1	0	1	
	వం	ప	ఒ	నూట రెండు
	1	0	2	
	వం	ప	ఒ	నూట మూడు
	1	0	3	
	వం	ప	ఒ	నూట నాలుగు
	1	0	4	
	వం	ప	ఒ	నూట ఐదు
	1	0	5	
	వం	ప	ఒ	నూట ఆరు
	1	0	6	



వం	ప	ఒ
1	0	7

నూట ఏడు



వం	ప	ఒ
1	0	8

నూట ఎనిమిది



వం	ప	ఒ
1	0	9

నూట తొమ్మిది



వం	ప	ఒ
1	1	0

నూట పది

ఉపాధ్యాయులకు సూచన

పూసల్ని, చట్రాన్ని ఉపయోగించి 101 నుండి 1000 వరకు సంఖ్యలను బోధించడం

తరువాత పటంలోని 101 నుండి 1000 వరకు సంఖ్యలను విద్యార్థులచే చదవడానికి, రాయడానికి అలవాటు చేయండి

101 నుండి 200 సంఖ్యలను చదవండి

101	111	121	131	141	151	161	171	181	191
102	112	122	132	142	152	162	172	182	192
103	113	123	133	143	153	163	173	183	193
104	114	124	134	144	154	164	174	184	194
105	115	125	135	145	155	165	175	185	195
106	116	126	136	146	156	166	176	186	196
107	117	127	137	147	157	167	177	187	197
108	118	128	138	148	158	168	178	188	198
109	119	129	139	149	159	169	179	189	199
110	120	130	140	150	160	170	180	190	200

201 నుండి 300 వరకు వదలిపెట్టబడిన సంఖ్యలను రాయండి

201	211						271		
202									
					253				
			235						
				247					
						269			
210		230						290	300

సంఖ్యల పేర్లు

సంఖ్య 28 ని ఇరవైఎనిమిది అని, 128ని నూట ఇరవై ఎనిమిది అని చదవండి

సంఖ్య పేరు రాయండి

సంఖ్య	సంఖ్య పేరు
137	నూట ముప్పై ఏడు
172	
225	
248	
301	
346	
439	
482	
535	ఐదు వందల ముప్పై ఐదు
591	
648	
672	
720	
776	
800	
875	
909	తొమ్మిది వందల తొమ్మిది
992	
999	
1000	ఒక వెయ్యి

ఉపాధ్యాయులకు సూచన

విద్యార్థులచే 1 నుండి 1000 వరకు సంఖ్యల పేర్లను నోటు పుస్తకంలో రాయించండి

కృత్యం 1

రంగులు దిద్దండి

- వందల స్థానంలో 3 ఉంటే - నీలం రంగు.
- పదుల స్థానంలో 9 ఉంటే - ఆకు పచ్చ రంగు
- ఒకట్ల స్థానంలో 5 ఉంటే - పసుపురంగు
- వందల స్థానంలో 7ఉంటే - ఎరుపురంగు



సంఖ్యా రేఖ

సరళ రేఖలో సంఖ్యలను సమానదూరంలో అమర్చవచ్చును.

ఈ సంఖ్యారేఖ సున్నునుండి మొదలై ముగింపు లేకుండా కొనసాగుతుంది.



సరి సంఖ్యలు మరియు బేసి సంఖ్యలు



2, 4, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28, 30.....

అనేవి సరి సంఖ్యలు.

1, 3, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29.....

అనేవి బేసి సంఖ్యలు

సూచన: సరి సంఖ్యల చివర (ఒకట్ల స్థానంలో) 0, 2, 4, 6, 8 ఉండడాన్ని, బేసి సంఖ్యల చివర 1, 3, 5, 7, 9 ఉండడాన్ని గమనించండి

ఒక తరగతిలో 24 మంది విద్యార్థులు ఉంటే వారిని రెండు సమాన జట్లుగా విభజించడానికి వీలౌతుంది.

24 = 12 + 12

సరి సంఖ్యలను రెండు సమాన వర్గాలుగా విభజించవచ్చును.

ఒక తరగతిలో 17 మంది విద్యార్థులు ఉంటే వారిని సమాన జట్లుగా విభజించడానికి వీలుకాదు.

17 = 8 + 8 మిగులు 1

బేసి సంఖ్యలను రెండు సమాన వర్గాలుగా విభజించలేము.

ప్రయత్నించి చూడు

పై విధంగా మరొక సరి సంఖ్యను, బేసి సంఖ్యను తీసుకుని చేసి చూడు

ప్రతి సరి సంఖ్య తరువాత ఒక బేసి సంఖ్య,
ప్రతి బేసి సంఖ్య తరువాత ఒక సరి సంఖ్య వస్తుంది.

అభ్యాసం 1

సరి సంఖ్యలను వృత్తం చేయండి	బేసి సంఖ్యలను వృత్తం చేయండి
47, 52, 69, 70, 84	32, 41, 50, 67, 93
132, 145, 149, 174, 199	105, 116, 125, 142, 151
216, 400, 401, 432, 455	217, 232, 245, 342, 357
522, 564, 575, 587, 600	535, 540, 557, 561, 592
921, 926, 932, 938, 947	830, 841, 853, 862, 899

దాట వేయు పద్ధతిలో మూడంకెల సంఖ్యలను లెక్కించడం

కప్ప సంఖ్యా రేఖపై 2 సంఖ్యలు చొప్పున దుమకడం.



కప్ప ఇంకను దుమకడానికి సహాయపడండి: 100, 102, 104, ____, ____, ____,

పదుల చొప్పున కలుపుతూ ఖాళీలను నింపండి :

గణితము



సంఖ్యల అమరికలను గుర్తించి వదలివేసిన ఖాళీలను పూరించండి:



సంఖ్యలను పోల్చి చూడండి

అనిత వద్ద 2 మిఠాయిలు మరియు ఆమె చెల్లె వనిత వద్ద 6 మిఠాయిలు ఉన్నాయి.

ఎవరి వద్ద ఎక్కువ మిఠాయిలు ఉన్నాయి?

వాటిని కింది విధంగా పోల్చవచ్చు.

2, 6 కంటె ముందు వస్తుంది 2 తరువాత 6 వస్తుంది

- చిన్న సంఖ్య ముందు వస్తుంది.
- పెద్ద సంఖ్య తరువాత వస్తుంది.

6 అనేది 2 కంటే ఎక్కువ

దీనిని ఈ విధంగా 6 > 2 రాయవచ్చును.

కాబట్టి వనిత వద్ద ఎక్కువ మిఠాయిలు ఉన్నాయి.

అభినయ 48 తపాలా బిళ్ళలను, గాయత్రి 52 తపాలా బిళ్ళలను సేకరించారు.

అయితే ఎవరు తక్కువ బిళ్ళలను సేకరించారు.



సంఖ్యా రేఖపై 48, 52 కంటే ముందు వస్తుంది.

కావున 48, 52 కంటే చిన్నది.

దీన్ని **48 < 52.** గా రాస్తాం.

కాబట్టి అభినయ తక్కువ బిళ్ళలను సేకరించింది అని చెప్పగలం.

బాలు వద్ద 12 రంగు పెన్సిల్లు, మణివద్ద 12 రంగు పెన్సిల్లు ఉన్నాయి. అయితే ఎవరి వద్ద ఎక్కువ, ఎవరి వద్ద తక్కువ పెన్సిళ్ళు ఉన్నాయి?

దీన్ని పోల్చేటప్పుడు ఇద్దరి రంగు పెన్సిళ్ళు సమానంగా ఉన్నాయి.

దీన్ని 12 = 12. గా రాస్తాం.

రెండు వేర్వేరు సంఖ్యలను పోల్చుట

రెండు వేర్వేరు సంఖ్యలను పోల్చేటప్పుడు దేనిలో ఎక్కువ అంకెలు ఉన్నవో అదే పెద్ద సంఖ్య అవుతుంది.

సూచన :

అంకెలన్ని రెండంకెల సంఖ్యల కంటె చిన్నవి.
రెండంకెల సంఖ్యలన్నీ మూడంకెల సంఖ్యల కంటె చిన్నవి.

98 మరియు 112 ని పోల్చుదాం.

వం	ప	ఒ
	9	8

వం	ప	ఒ
1	1	2

112 అనేది 3 అంకెల సంఖ్య మరియు 98 అనేది 2 అంకెల సంఖ్య.

కాబట్టి 112, 98 కంటె పెద్ద సంఖ్య.

దీన్ని **112 > 98.**గా రాస్తాం.

కింది సంఖ్యల జతలను పోల్చండి, చిన్న సంఖ్యను వృత్తంగీసి గుర్తించండి.

87, 145	191, 32
123, 46	29, 165

సమాన అంకెలున్న సంఖ్యలను పోల్చడం:

అంకెలు సమానమైనప్పుడు వందల స్థానంలో ఉండే అంకెలను పోల్చాలి. ఏ అంకె అయితే వందల స్థానంలో పెద్దదిగా ఉంటుందో ఆ సంఖ్య పెద్దది.

123 ను 200 తో పోల్చండి.

వం	ప	ఒ
1	2	3

వం	ప	ఒ
2	0	0

వందల స్థానంలో ఉన్న 2, 1 కంటె పెద్దది కావున 123 కంటె 200 పెద్ద సంఖ్య.

దీన్ని 200 > 123, లేదా 123 < 200 గా రాస్తాం.

వందల స్థానంలో అంకెలు సమానమైనప్పుడు పదుల స్థానంలో ఉన్న అంకెలను పోల్చి, వాటిలో ఏ అంకె అయితే పెద్దదిగా ఉంటుందో ఆ సంఖ్య పెద్దది అవుతుంది.

156 ను 131 తో పోల్చండి.

వం	ప	ఒ
1	5	6

వం	ప	ఒ
1	3	1

వందలస్థానంలో ఉన్న అంకెలు సమానం. కావున పదుల స్థానంలో ఉన్న అంకెలను పోల్చండి.

5, 3 కంటె పెద్దది. కావున 131 కంటె 156 పెద్ద సంఖ్య.

దీన్ని 156 > 131, లేదా 131 < 156. గా రాస్తాం.

అంకెలు వందల స్థానంలో మరియు పదుల స్థానంలో సమానమైనప్పుడు ఒకట్లస్థానంలో ఉన్న అంకెలను పోల్చాలి. ఏ అంకె అయితే ఒకట్లస్థానంలో పెద్దదిగా ఉంటుందో ఆసంఖ్య పెద్దది.

165 ను 168 తో పోల్చండి.

వం	ప	ఒ
1	6	5

వం	ప	ఒ
1	6	8

8 ,5 కంటె పెద్దది. కావున 165 కంటె 168 పెద్ద సంఖ్య

దీన్ని 168 > 165. లేదా 165 < 168.గా రాస్తాం.

326 ను 326 తో పోల్చండి.

వం	ప	ఒ
3	2	6

వం	ప	ఒ
3	2	6

వందల స్థానంలో , పదుల స్థానంలో మరియు ఒకట్ల స్థానంలోని అంకెలు సమానం.

కావున 326 = 326

కింది సంఖ్యల జతలను పోల్చి, మిక్కిలి చిన్న సంఖ్యకు వృత్తం గీయండి.

173, 165

592, 595

335, 383

440, 404

అభ్యాసం 2

గళ్ళలో < , > లేదా = ను గుర్తించండి :

312		483	761		683
419		547	416		419
408		308	394		387
387		487	782		782
512		512	983		990

సంఖ్యల క్రమం

చిన్న సంఖ్య నుండి పెద్ద సంఖ్య వరకు రాయడాన్ని ఆరోహణ క్రమం అంటారు.
పెద్ద సంఖ్య నుండి చిన్న సంఖ్య వరకు రాయడాన్ని అవరోహణక్రమం అంటారు.

144, 148 మరియు **145** ఈ సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమంలో రాద్దాం.

సంఖ్యా రేఖను గమనించండి :



144 ,145 కంటె చిన్నది.

145 ,148. కంటె చిన్నది.

ఆరోహణ క్రమం

144 < 145 < 148

144, 145, 148

అవరోహణ క్రమం

148 > 145 > 144

148, 145, 144

అభ్యాసం 3

1. కింది సంఖ్యలను ఆరోహణక్రమంలో రాయండి :

(a) 253, 248, 384



(b) 492, 499, 493



(c) 569, 539, 589



(d) 795, 759, 756



2. కింది సంఖ్యలను అవరోహణక్రమంలో రాయండి :

(a) 205, 210, 290



(b) 212, 503, 369



(c) 323, 303, 332



(d) 405, 407, 437



ఇవ్వబడిన అంకెలతో మిక్కిలి పెద్ద సంఖ్యను, మిక్కిలి చిన్న సంఖ్యను రాయండి.



ఇవ్వబడిన అంకెలతో ఏ విధంగా మిక్కిలి పెద్ద సంఖ్యను రూపొందించగలం ?

ఇవ్వబడిన అంకెలను అవరోహణ క్రమంలో అమర్చండి. మిక్కిలి పెద్ద సంఖ్య వస్తుంది.



మిక్కిలి పెద్ద సంఖ్య : 521



ఇవ్వబడిన అంకెలను ఆరోహణ క్రమంలో అమర్చండి. మిక్కిలి చిన్న సంఖ్య వస్తుంది.

మిక్కిలి చిన్న సంఖ్య : 125

మరొక ఉదాహరణను గమనిద్దాం:

1, 0, 3 అనేవి ఇవ్వబడిన అంకెలు.

వీటిని ఉపయోగించి మూడంకెలసంఖ్యలలో మిక్కిలి పెద్ద సంఖ్య, మిక్కిలి చిన్న సంఖ్యను రూపొందించవచ్చును.

గణితము

మిక్కిలి పెద్ద సంఖ్య 310

మిక్కిలి చిన్న సంఖ్య 013

అయితే 013 రెండంకెల సంఖ్య

ఓ ! క్షమించండి! ఏం చేద్దాం ?

సున్నతో సంఖ్యలను ప్రారంభించ కూడదు.

అవును ! నేను తెలుసుకున్నా. మిక్కిలి చిన్న సంఖ్య 103

అభ్యాసం 4

ఇవ్వబడిన అంకెలతో మిక్కిలి పెద్ద సంఖ్యను, మిక్కిలి చిన్న సంఖ్యను రాయండి:

అంకెలు	మిక్కిలి పెద్ద సంఖ్య	మిక్కిలి చిన్న సంఖ్య
5 7 4		
3 6 9		
8 0 1		

కృత్యం 2

- 0 నుండి 9 వరకు అంకెల అట్టలను తయారు చేయండి.
- అంకెలు కనపడకుండా అట్టలను బోర్లించి ఉంచాలి.
- ఏవేని మూడు అట్టలను తిప్పి వాటిని ఉపయోగించి వీలైనన్ని 3 అంకెల సంఖ్యలను రాయండి.
- వాటిలో మిక్కిలి పెద్ద సంఖ్యను విద్యార్థులచే గుర్తింప జేయండి.
- అదే విధంగా చిన్న సంఖ్యను గుర్తింపజేయండి.



నేనే చేస్తా

తేది : .....

గణితము

1) వదలి పెట్టబడిన సంఖ్యలను పూరించండి.

551		561							596
552									
553									
			570						600

2) సంఖ్య పేర్లను రాయండి.

254 _____

486 _____

595 _____

991 _____

1000 _____

3. ఖాళీలను పూరించండి.

a) 266 _____ వందలు _____ పదులు _____ ఒకట్లు

b) 405 _____ వందలు _____ పదులు _____ ఒకట్లు

c) 574 _____ వందలు _____ పదులు _____ ఒకట్లు

d) 896 _____ వందలు _____ పదులు _____ ఒకట్లు

e) 999 _____ వందలు _____ పదులు _____ ఒకట్లు

4. సరియైన సంఖ్యను గుర్తించి వృత్తం గీయండి.

a) 3 వందలు 9 పదులు 0 ఒకట్లు 309, 390, 903

b) 5 వందలు 2 పదులు 2 ఒకట్లు 522, 225, 520

c) 6 వందలు 5 పదులు 1 ఒకట్లు 156, 651, 516

d) 9 వందలు 0 పదులు 9 ఒకట్లు 990, 909, 900

5. వృత్తం గీయబడిన అంకె స్థానవిలువను రాయండి.

a) (7) 2 5 b) 9 (4) 7 c) 1 4 (5)

6. ఐదేసి చొప్పున రెట్టిస్తూ రాయండి.



7. సరి సంఖ్యలను, బేసి సంఖ్యలను కనుక్కోండి.

133, 146, 327, 548, 575, 932, 601, 99, 74, 500.

సరి సంఖ్యలు :

బేసి సంఖ్యలు :

8. సంఖ్యలను పోల్చి చూసి గళ్ళలో <, >, = రాయండి

118	☐	340
225	☐	176
347	☐	325

875	☐	600
500	☐	500
925	☐	928

9. వృత్తంలోని సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమంలో రాయండి.



(ఆరోహణ క్రమం)

☐ ☐ ☐ ☐ ☐ ☐ ☐ ☐

(అవరోహణ క్రమం)

☐ ☐ ☐ ☐ ☐ ☐ ☐ ☐

10. 7, 4, మరియు 5 ను ఉపయోగించి మూడంకెల సంఖ్యలలో మిక్కిలి పెద్ద సంఖ్యను, మిక్కిలి చిన్న సంఖ్యను రాయండి.

పెద్ద సంఖ్య : ☐

చిన్న సంఖ్య : ☐

అభిప్రాయం

ఉపాధ్యాయుల సంతకం